

కాగజ్‌నగర్ పట్టణంలోని ఫారెస్ట్ క్వార్టర్స్‌లో ఓటు హక్కు వినియోగించుకుంటున్న దివ్యాంగుడు జాకీర్ పాషా



ఓటు వేసి సిరా చుక్క చూపిస్తున్న చెన్నూర్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ అర్చనాగిల్డా దంపతులు, మంత్రి అల్లోల కోడలు దివ్యారెడ్డి, ఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఏపీపీఎస్సీ సభ్యుడు పైడిపెల్లి రవీందర్‌రావు దంపతులు, ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్, ఉట్నూర్ జడ్పీటీసీ రాథోడ్ చారులత



మంచిర్యాలలో ఓటు హక్కు వినియోగించుకున్న ముస్లిం మహిళలు



తాళ్లపేటలో మొదటి ఓటు హక్కు వినియోగించుకున్న యువతులు



బేల మండలంలో ఓటు స్లిప్‌లు చూపిస్తున్న ఓటర్లు



లక్ష్మణచాంద : చింతల్‌చాందలో ఓటేయడానికి వచ్చిన మహిళలు



ఇచ్చోడ : అడిగామలో ఓటు వేసిన యువతీ యువకులు



నిర్మల్‌లో వేలికి సిరా చూపిస్తున్న ట్రాన్స్‌జెండర్లు



తిర్యాణి : లక్ష్మీపూర్‌లో ఓటు హక్కు వినియోగించుకుంటున్న ఎమ్మెల్యే ఆత్రం సక్కు



చెన్నూర్‌లో ఓటు వేసేందుకు బారులు తీరిన మహిళలు

# ఓటోత్సాహం

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

- బారులు తీరి ఓటేసిన ప్రజలు
- ఇన్‌టైమ్‌లో కేంద్రాలకు వచ్చిన వారందరికీ ఛాన్స్
- ఊపిరి పీల్చుకున్న అధికార యంత్రాంగం
- 3న తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా** ప్రజలు ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. 10 నియోజకవర్గాల్లోని 2,857 పోలింగ్ కేంద్రాల్లో గురువారం ఎన్నికలు నిర్వహించగా, ప్రజలు తరలివచ్చి ఓటేసేందుకు ఆసక్తి చూపారు. సమస్యాత్మక నియోజకవర్గాలైన మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్, ఆసిఫాబాద్, సిర్పూర్‌లో పోలింగ్ గంట ముందే ఉదయం 7 గంటలకు ప్రారంభించి.. సాయంత్రం 4 గంటలకే ముగించారు. సాయంత్రం 4 గంటల్లోపు పోలింగ్ కేంద్రానికి వచ్చినవారందరికీ ఓటు వేసే అవకాశమిచ్చారు. ఇక ఆదిలాబాద్, బోథ్, నిర్మల్, ఖానాపూర్, ముథోల్ నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరిగింది. ఉదయం కాస్త మందకొడిగా సాగగా, మధ్యాహ్నం తర్వాత ఓటర్ల రాక పెరిగింది. సాయంత్రం ఎన్నికలు ముగిసిన తర్వాత ఈవీఎంలు, ఎన్నికల సామగ్రిని కౌంటింగ్ కేంద్రాలకు తరలించారు. ఒకటీ.. రెండు ఘటనలు తప్ప.. పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకున్నది.

ఇక 3న ఓట్లు లెక్కించనుండగా, అభ్యర్థుల భవితవ్యం తేలనున్నది.





బెజ్జూర్ : చంటి పాపతో ఓటు వేయడానికి వచ్చిన మహిళ



ఆదిలాబాద్‌లోని హిందీ హైస్కూల్‌లో ఓటు వేసేందుకు పాపతో వచ్చిన మహిళ

బేలలో మొదటి సారి ఓటు వేసేందుకు వచ్చిన కవలలు



సొనాలలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీపీ తుల శ్రీనివాస్



రెబ్బెన : గోలేటిలో ఓటు వేసేందుకు వచ్చి జాబితాను చూసుకుంటున్న ఓటర్లు



ఆదిలాబాద్ : కేఆర్కే కాలనీలో పోలింగ్ నం-143, 144 వద్ద బారులుతీరిన ఓటర్లు



ఆసిఫాబాద్‌లో ఓటు హక్కును వినియోగించుకుంటున్న కలెక్టర్ హేమంత్ సహదేవరావు, ఆయన సతీమణి రేవతి



బెజ్జూర్ : సలుగుపల్లిలో రెండు పోలింగ్ బూత్‌ల వద్ద మందులు పంపిణీ చేస్తున్న వైద్య సిబ్బంది



ఆదిలాబాద్‌లో ఓటు వేసేందుకు వచ్చిన మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ మనీషా



ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని తిర్పెల్లిలో ఓటు వేసేందుకు వచ్చిన వృద్ధురాలు



దిలావర్‌పూర్: ఓటు వేసేందుకు లైన్‌లో ఉన్న ఓటర్లు



కెరమెరిలో ఓటు వేసేందుకు బారులు తీరిన ప్రజలు





మందమర్రిలోని సెల్ఫీ పాయింట్ వద్ద ఓటు వేసినట్లు చూపుతున్న మహిళ



లక్ష్మణచాంద : పీచరలో ఓటేసేందుకు వృద్ధురాలిని ఎత్తుకొని వస్తున్న వ్యక్తి